ఈనాడు
కర్నూలు
గురువారం 31 జనవరి 2013 16 పేజీలు

# శ్రీలక్ష్మి పాఠశాలలో సృజనాత్మక బోధన

**కర్నూలు విద్య, న్యూస్‌టుడే:** కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీ శ్రీలక్ష్మి ఉన్నత పాఠశాలలో సృజనాత్మక బోధనను అందించేందుకు ఉపక్రమించారు. అందులో భాగంగా బుధవారం క్రియ లర్నింగ్ స్టూడియోను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్డీఓ పూర్వ సంచాలకులు ఎల్.ఆర్.జయంతి హాజరై స్టూడియోను ప్రారంభించి ప్రసంగించారు. క్రియా లర్నింగ్ ద్వారా విద్యార్థులకు అవసరమైన అన్ని అంశాల విషయ గ్రహణం, ఆలోచించే విధానం, భావవ్యక్తీకరణ నైపుణ్యాం అలవడుతుందన్నారు. శ్రీలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.మాధవీలత మాట్లాడుతూ తల్లిదండ్రులు అభిలాష, విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా సృజనాత్మక విద్యను అందించేందుకు క్రియా లర్నింగ్ పద్ధతిని అనుసరిస్తున్నామన్నారు. అందులోభాగంగానే స్టూడియోను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మి పాఠశాల కరస్పాడెంట్ వంశీకృష్ణ, ప్రిన్సిపల్ రేఖ, ప్రైవేట్ విద్యాసంస్థల అధినేతలు వి.జనార్ధన్‌రెడ్డి, జి.పుల్లయ్య, లీలారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బయ్య, ప్రశాంత్‌రెడ్డి, రాఘవరెడ్డి, స్వామి, వాసుదేవయ్య, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



క్రియాలర్నింగ్ స్టూడియోను ప్రారంభిస్తున్న డీఆర్‌డీఓ పూర్వ డైరెక్టర్ జయంతి, తదితరులు